459) బౌళిరామక్రియ/కేదారగౌళ

ప॥ అన్నిటికి హరి యంతర్యామి మూలము। విన్నకన్నగతులెల్ల వృథా మూలము॥

చ॥ లాలితవైరాగ్యమూలము మోక్షము। ఆలరిసంసారమూల మతిబంధము।
మేలిమిశాంతమూలమే సుఖము। వీలి క్రోధమూలమే వెడదుఃఖము॥

చ॥ కైకొనుభవములే కర్మమూలము। శ్రీకాంతునిపై భక్తిచిన్మూలము।
పైకొన్న ధ్యానమెల్ల భావమూలము। దీకొని లంపటములు దేహమూలము॥

చ॥ అరుదైసుజ్ఞాన మాచార్యమూలము। ధరణి జగత్తెల్లా ధనమూలము।
పరము శ్రీవేంకటపతిమూలము। హరి నా కితనిశరణాగత మూలము॥